"మధురమైన పిల్లలూ - మీరు కర్మయోగులు, కర్మ చేస్తూ తండ్రి స్మృతిలో ఉండండి, స్మృతిలో ఉండడం ద్వారా ఏ వికర్మ జరగదు"

ప్రశ్న:- తండ్రితో బుద్ధియోగం జోడింపబడకపోవడానికి ముఖ్యమైన కారణము ఒకటి ఉంది - అదేమిటి?

జవాబు:- లోభము. ఏదైనా వినాశీ వస్తువులపై లోభముంటే, తినడములో లేక ధరించడములో అభిరుచి ఉంటే వారి బుద్ధి తండ్రితో జోడింపబడదు, అందుకే బాబా విధిని తెలియజేస్తున్నారు, పిల్లలూ, అనంతమైన తండ్రి నుండి వారసత్వము తీసుకునే లోభం ఉంచుకోండి. ఇంకే వస్తువుపైనా లోభము ఉంచుకోకండి. లేదంటే ఏ వస్తువుపైనైతే అధిక ప్రేమ ఉంటుందో ఆ వస్తువే అంతిమంలో కూడా గుర్తుకొస్తుంది మరియు పదవి భ్రష్టమైపోతుంది.

గీతము:- మేల్కోండి, ప్రేయసులారా మేల్కోండి... (జాగ్ సజనియా జాగ్...)

ఓంశాంతి. ఇప్పుడు పిల్లలకైతే తెలుసు, ప్రపంచంలోని వారంతా, మనందరము పరస్పరంలో సోదరులము అని అంటారు. వి ఆర్ ఆల్ బ్రదర్స్. కానీ ఆ ఆత్మలకు మనం తండ్రి సంతానము అన్నది ఎందుకు అర్థం కాదు. వారు రచయిత, మనం రచన. మనం సోదరులము అని జంతువులైతే అనవు. మనుష్యులే అలా భావిస్తారు మరియు మనమంతా సోదరులము అని అంటారు కూడా. రచయిత అయిన తండ్రి ఒక్కరే. వారినే పరమపిత పరమాత్మ అని అంటారు. సోదరిని సోదరుడు అని అనలేరు. ఎప్పుడైతే అందరూ స్వయాన్ని ఆత్మగా భావిస్తారో, అప్పుడు మనం పరస్పరంలో సోదరులము అని అంటారు. ఆత్మ తప్ప ఇంకేదీ అలా అవ్వదు. ఒక్క తండ్రికి దైహిక పిల్లలైతే ఇంతమంది ఉండరు. మనం పరస్పరంలో సోదరులము అని ఇప్పుడు మీకు బాగా గుర్తుంది. తండ్రి కూర్చొని పిల్లలను చదివిస్తారు. భగవానువాచ - ఓ పిల్లలూ, కావున చాలామందిని చదివిస్తారు కదా. ఓ అర్జునా, అని మాత్రమే అనరు, ఒక్కరి పేరునే తీసుకోరు. అందరినీ చదివిస్తారు. స్కూలులో మాస్టరు - ఓ పిల్లలూ, బాగా చదువుకోండి అని అంటారు కదా. అందరూ విద్యార్థులే. కానీ టీచర్ పెద్దవారు, వృద్ధుడు, అందుకే విద్యార్థులను పిల్లలు-పిల్లలు అని అంటారు. అక్కడ ఎవరూ స్వయాన్ని ఆత్మగా అయితే భావించరు. అక్కడైతే దైహిక సంబంధమే ఉంటుంది. ఎలాగైతే గాంధీకి బాపు అన్న పదవిని ఇచ్చారు. మేయర్ ను కూడా ఫాదర్ అని అంటారు. ఇటువంటి పదవినైతే చాలామందికి ఇస్తారు. ఇక్కడైతే మీరు అర్థం చేసుకున్నారు, ఆత్మలైన మనము సోదరులము. కావున సోదరులకు తండ్రి తప్పకుండా కావాలి. ఆత్మలందరికీ తెలుసు, వారు మన తండ్రి, వారిని గాడ్ ఫాదర్ అని అంటారు. మా గాడ్ ఫాదర్ అని ఆత్మే అన్నది. లౌకిక ఫాదర్ ను గాడ్ అని అనరు. మనం ఆత్మలము అని మీకు తెలుసు. బాబా మనల్ని చదివించడానికి వచ్చారు అనగా పతితులను పావనులుగా చేసేందుకు వచ్చారు. మనల్ని పతితుల నుండి పావనులుగా చేసి, మళ్ళీ పావన ప్రపంచానికి యజమానులుగా తయారుచేస్తారు. ఈ విషయాలు ఎవ్వరికీ తెలియవు. ఇక్కడ పిల్లలైన మీకు తెలిసి కూడా మళ్ళీ కర్మ చేయడంలో మర్చిపోతారు. స్మృతిలో ఉన్నట్లయితే వికర్మలు జరగవు. కర్మయోగులైతే మీరే. సన్యాసులది కర్మ సన్యాసము. కేవలం బ్రహ్మ తత్వముతో యోగము జోడిస్తారు. కానీ రోజంతా యోగమును జోడించలేరు. బ్రహ్మములోకి వెళ్ళడము కోసం యోగము జోడిస్తారు. బ్రహ్మమును గుర్తు చేయడముతో మేము బ్రహ్మములో లీనమైపోతామని భావిస్తారు. కానీ రోజంతా అయితే బ్రహ్మమును గుర్తు చేయలేరు మరియు ఆ స్మృతి ద్వారా వికర్మలు కూడా వినాశనమవ్వవు. పతిత-పావనా అని అంటూ ఉంటారు. అదైతే తండ్రినే అంటారు. పతిత-పావనా అని బ్రహ్మమును లేక పతిత-పావన అని తత్వమును అనరు. అందరూ తండ్రినే పతిత-పావన అని అంటారు. బ్రహ్మమును ఫాదర్ అని ఏమీ అనరు. బ్రహ్మము కోసం ఎవ్వరూ తపస్య చేయరు. శివుని తపస్యనే చేస్తారు. శివుని మందిరాలు కూడా ఉన్నాయి. తత్వము యొక్క మందిరము తయారవ్వగలదా? బ్రహ్మములోనైతే ఆత్మలు అండము వలె ఉంటాయి, అందుకే శాస్త్రాలలో బ్రహ్మాండము అని అన్నారు. అది పేరేమీ కాదు. అది ఇల్లు, ఆకాశ తత్వములో సాకారీ మనుష్యులు ఎంతమంది ఉంటారు, అలాగే అక్కడ ఆత్మలు ఉంటాయి.

పిల్లలైన మీకు తెలుసు, బాబా ద్వారా మనం డ్రామా ఆది మధ్యాంతాల జ్ఞానమును తీసుకొని మొత్తం రహస్యాన్ని తెలుసుకొని, మొత్తం వృక్షం యొక్క జ్ఞానాన్ని అర్థం చేసుకొని మాస్టర్ బీజరూపులుగా అయిపోతాము. పరమపిత పరమాత్మలో మొత్తం జ్ఞానము ఉంది, మనం వారి పిల్లలము. వారు కూర్చొని అర్థం చేయిస్తారు - ఈ కల్ప వృక్షం యొక్క ఉత్పత్తి, పాలన మరియు సంహారము ఎలా జరుగుతుంది, ఉత్పత్తి అని అనడము వలన కొత్త ప్రపంచాన్ని

ఉత్పన్నం చేసినట్లుగా అవుతుంది. స్థాపన అన్న పదము సరైనది. బ్రహ్మా ద్వారా పతితులను పావనంగా చేస్తారు. పతిత-పావన అన్న పదము తప్పకుండా కావాలి. సత్యయుగములో అందరూ సద్గతిలో ఉంటారు, కలియుగములో అందరూ దుర్గతిలో ఉంటారు. దుర్గతి ఎందుకు, ఎలా కలిగింది? ఇది ఎవ్వరికీ తెలియదు. సర్వుల సద్గతి దాత ఒక్కరే అని పాడుతారు కూడా. ఇది ఒక ఆట అని ఆత్మ అర్థం చేసుకుంటుంది. ''సదా శివ'' అని తండ్రి మహిమను పాడుతారు. సుఖాన్ని ఇచ్చేవారు శివుడు, దుఃఖహర్త, సుఖకర్త అని పాడుతారు కూడా. భారత్ లో లక్ష్మీ-నారాయణుల రాజ్యముండేది. ఇప్పుడైతే లేదు. లక్ష్మీ-నారాయణులను భగవతి, భగవాన్ అని అంటారు, వారి రాజధానిని ఎవరు స్థాపించారు? భగవంతుడు నిరాకారుడు, వారి నుండి ఆత్మలు వారసత్వాన్ని పొందుతాయి. ఆత్మలే 84 జన్మలు తీసుకుంటూ-తీసుకుంటూ దిగజారుతూ వస్తాయి. దిగజారుతూ-దిగజారుతూ దుర్గతిని పొందుతాయి. ఈ విషయాన్ని అర్థం చేయించాలి, పరమాత్మ సర్వవ్యాపి కాదు. ఆ తండ్రి సద్గతి దాత, మనందరము సోదరులము, తండ్రులము కాము. ఇలా ఏమైనా అంటారా - తండ్రి సోదరుల రూపాన్ని ధరించాడు అని. అలా అనరు, అందుకే మొదట ఈ విషయం చెప్పండి, పరమపిత పరమాత్మతో మీకు ఏం సంబంధం ఉంది? లౌకిక సంబంధము గురించైతే అందరికీ తెలుసు. ఆత్మలకు తండ్రి నిరాకారుడు. వారిని హెవెన్లీ గాడ్ ఫాదర్ అని అంటారు. ఫాదర్ తప్పకుండా కొత్త రచనకు యజమానులుగా తయారుచేసి ఉంటారు. ఇప్పుడు మనం యజమానులుగా లేము. మనం సుఖమయంగా ఉండేవారము. దుఃఖితులుగా ఎవరు చేసారు? ఇది తెలియదు. అర్ధకల్పం నుండి రావణుడి రాజ్యం కొనసాగింది, కావున భారత్ కు ఇలాంటి పరిస్థితికి ఏర్పడింది. భారత్ పరమపిత పరమాత్మ యొక్క జన్మ స్థానము. భారత్ లో భగవంతుడు వచ్చారు. తప్పకుండా స్వర్గ స్థాపన చేసి ఉంటారు. శివ జయంతి కూడా జరుపుకోబడుతుంది. మీరు రాయవచ్చు కూడా - మేము ఫలానా జన్మ దినాన్ని జరుపుకుంటున్నాము. మనుష్యులు ఆశ్చర్యపోతారు, వీరేమి చెప్తున్నారు? అభినందనలు కూడా తెలపండి. వారికి చెప్పండి, మేము పతిత-పావనుడు, సద్గతిదాత అయిన పరమపిత పరమాత్మ శివుని జయంతిని జరుపుకుంటున్నాము. ఆ రోజును చాలా ఆడంబరముగా జరుపుకోవాలి. సర్వుల సద్గతి దాత యొక్క జయంతి తక్కువ విషయమా? విమానాల ద్వారా పెద్ద-పెద్ద నగరాలలో కరపత్రాలను వేయాలి. అప్పుడు వార్తాపత్రికలలో కూడా వస్తుంది. చాలా సుందరమైన కార్డులను తయారుచేయాలి. అతి ప్రియమైన తండ్రి గురించి చాలా మహిమను రాయాలి. భారత్ ను మళ్ళీ స్వర్గముగా చేసేందుకు వచ్చారు. ఆ తండ్రే రాజయోగాన్ని నేర్పుతున్నారు. వారసత్వం కూడా వారే ఇస్తారు. శివ జయంతి యొక్క కార్డులు చాలా మంచివి, సుందరమైనవి ముద్రించాలి. ప్లాస్టిక్ పైన కూడా ముద్రించవచ్చు. కానీ ఇంకా అల్పబుద్ధి కలవారిగా ఉన్నారు, రాజా, రాణిగా అయితే కోట్లలో ఎవరో అవుతారు. ఇకపోతే, ఎవరైతే తప్పకుండా నిర్లక్ష్యులుగా ఉంటారో, వారు ప్రజలుగా అవుతారు. మాల 108 మందిది ఉంటుంది, ఇకపోతే, ప్రజలుగా అయితే చాలామంది అవుతారు. మేమైతే నిర్లక్ష్యులుగానే ఉన్నాము అన్నట్లు కూడా ఉండకూడదు, చాలా పురుషార్థం చేయాలి. బాబా చాలా అర్థం చేయిస్తారు, కానీ కష్టంగా అమలులోకి తీసుకువస్తారు. ఇక్కడ స్వయాన్ని అల్లా పిల్లలుగా భావిస్తారు, బయటికి వెళ్ళడముతోనే మాయ గుడ్లగూబ వలె చేసేస్తుంది, మాయ అంతటి కఠినమైనది. రాజ్యం తీసుకునేవారు కొందరే వెలువడుతారు. చంద్రవంశీయులను కూడా మనం ఫెయిల్ అని అంటాము. మీకు అందరి చదువు గురించి మరియు పదవి గురించి తెలుసు. ప్రపంచంలో రామచంద్రుని పదవి గురించి ఎవరికైనా తెలిసి ఉంటుందా? బాబా బాగా అర్థం చేయిస్తారు. మనం శివ జయంతి కోసం మనుష్యులు విస్మయం చెందే విధంగా ఫస్ట్ క్లాస్ ఆహ్వానాన్ని ఎలా తయారుచేయాలి. విచార సాగర మథనము ప్రసిద్ధి చెందింది. శివబాబా ఏమైనా విచార సాగర మథనము చేయాలా. ఇది పిల్లల పని. బాబా సలహానిస్తారు - ఎవరి బుద్ధిలోకైనా వచ్చింది కానీ పని చేయకపోతే బాబా వారిని మూర్ఖులు అని అంటారు. పిల్లలకు తెలుసు, పరమపిత పరమాత్మ మనల్ని బ్రహ్మా ద్వారా విష్ణుపురికి యజమానులుగా చేస్తున్నారు. శంకరుని ద్వారా వినాశనం జరగనున్నది. త్రిమూర్తి పైన నిలబడి ఉన్నారు.

మీరందరూ పండాలు, ఆత్మిక యాత్రను నేర్పిస్తారు. సత్యమేవ జయతే... అని మీరు కూడా రాయవచ్చు. తప్పకుండా సత్యమైన బాబా మనకు విజయాన్ని పొందడం నేర్పిస్తారు లేదా విజయాన్ని ప్రాప్తింపజేస్తారు. ఎవరైనా అభ్యంతరం చెబితే వారికి అర్థం చేయించాలి. శివ జయంతిని ఎలా జరపాలి అని బాబాకు ఆలోచన వచ్చింది. గీతా భగవంతుడు శివుడు, శ్రీకృష్ణుడు కాదు, దీనిని చాలా ప్రచారం చేయాలి. వారు రచయిత, వీరు రచన. వారసత్వం ఎవరి ద్వారా లభిస్తుంది? శ్రీకృష్ణుడు మొదటి రచన. సాగరంలో రావి ఆకుపై శ్రీకృష్ణుడు వచ్చినట్లుగా చూపిస్తారు. ఇది గర్భ మహలుకు సంబంధించిన విషయము. స్వర్గంలో గర్భ మహలులో ఆనందం ఉంటుంది. ఇక్కడ నరకంలో గర్భ జైలులో ఇబ్బంది పడతారు. సత్యయుగంలో గర్భ మహలు, కలియుగంలో గర్భ జైలు ఉంటాయి. శ్రీకృష్ణుని చిత్రము ఎంత బాగుంది. నరకాన్ని కాలితో తన్నుతున్నారు. శ్రీకృష్ణుడికి 84 జన్మలు అని కూడా రాసి ఉంది. భగవానువాచ, మీకు మీ జన్మల గురించి తెలియదు, నేను మీకు తెలియజేస్తాను. కావున ఎవరైతే పూర్తి 84 జన్మలు తీసుకున్నారో, వారికే అర్థం

చేయిస్తాను. ఇది ఎంత సహజమైనది. దీనితోపాటు నడవడిక కూడా కావాలి. అనంతమైన తండ్రి నుండి వారసత్వం తీసుకునే లోభముంచుకోవాలి, ఇంకే వస్తువు పట్ల లోభము ఉండకూడదు, అందుకే బుద్ధి వెళ్ళేటువంటి వస్తువేదీ మీ వద్ద ఉంచుకోకూడదు. లేదంటే పద భ్రష్టులుగా అయిపోతారు. దేహ సహితంగా ఏవైతే ఉన్నాయో అన్నింటి నుండి బుద్ధిని తొలగించాలి. ఒక్క తండ్రిని స్మృతి చేయాలి. మనుష్యులెవరైనా ఎక్కువ ఫర్నీచర్ ను ఉంచుకునేవారై ఉంటే మరణించే సమయంలో అది గుర్తుకొస్తూ ఉంటుంది. ఏ వస్తువుపైనైతే ఎక్కువ ప్రేమ ఉంటుందో, అది చివర్లో తప్పకుండా గుర్తుకువస్తుంది. తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తారు, ఏ వస్తువును లోభానికి వశమై దాచిపెట్టి ఉంచుకోకండి. యజ్ఞం నుండి ప్రతి వస్తువు లభించగలదు. ఏదైనా దాచి ఉంచితే బుద్ధి తప్పకుండా వేలాడుతుంది. బాబా ఆజ్ఞ ఏమిటంటే - ఇది శివబాబా భండారి - పిల్లలకు అన్నీ లభించాలి. ఇటువంటి ఆలోచన కూడా రాకూడదు, ఫలానావారి చీర బాగుంది, నేను కూడా ధరించాలి. అరే, మీరు తండ్రి నుండి రాజ్యం యొక్క వారసత్వాన్ని తీసుకునేందుకు వచ్చారా లేక చీర యొక్క వారసత్వాన్ని తీసుకునేందుకు వచ్చారా? ఎవరైతే మంచి సేవను చేస్తారో, వారిపై అందరూ బలిహారమవుతారు. వారికి చెప్పండి, మేము శివుని భండారి నుండి లభించినది తప్ప ఇంకేదీ ధరించజాలము. మేము యజ్ఞం నుండే తీసుకుంటే శివబాబా భండారి నుండి ఇది లభించింది అని బాబా స్మృతి ఉంటుంది. లేదంటే దొంగతనము మొదలైనవి అలవాటైపోతాయి. అరే, ఇక్కడ త్యాగం చేస్తే అక్కడ చాలా ఫస్ట్ క్లాస్ వస్తువులు లభిస్తాయి. శివబాబా అప్పుడప్పుడు పిల్లలకు పరీక్ష కూడా తీసుకుంటారు. దేహాభిమానం ఎంత ఉంది అన్నది చూస్తారు. మీ ప్రతిజ్ఞ ఏమిటంటే - ఏది తినిపిస్తే, ఏది ధరింపజేస్తే...మొదలైనవి. ఇది శివబాబా ఇస్తున్నారు అని మనసులో భావించాలి. ఇంతటి ఫస్ట్ క్లాస్ అవస్థ ఉండాలి. బాబా నుండి పూర్తి వారసత్వం తీసుకోవాలంటే శ్రీమతంపై పూర్తి-పూర్తిగా పురుషార్థం చేయండి. బాబా సలహాపై నడవండి. బాబా, మమ్మా అని అంటున్నప్పుడు పూర్తి-పూర్తిగా ఫాలో చేయండి. అందరికీ మార్గం తెలియజేయండి. బాబా నుండి వారసత్వం లభించింది, అది మళ్ళీ లభిస్తుంది. స్మృతి యాత్రను చేస్తూ ఉండండి. బాబా అర్థం చేయిస్తారు - మీరు ఎంత బలశాలిగా అవుతారో అంతగా మాయ తీవ్రంగా వస్తుంది. మీరు ఎందుకు తికమకపడతారు? కొందరు పిల్లలకు బాబా రాస్తారు, మీరైతే చాలా మంచి సేవను చేసేవారు. మాయ తుఫానులు వస్తాయి - జీవిత కాలమంతా బ్రహ్మచర్యంలోనే ఉంటానా? వృద్ధాప్యంలో కూడా మాయ పన్నాగం వేస్తుంది, వివాహం చేసుకోవాలి, ఇది చేయాలి అని. మాయ వృద్ధులను కూడా యవ్వనులుగా చేసేస్తుంది. అలా ఇబ్బంది పెడుతుంది. మీరెందుకు భయపడతారు? ఎన్ని తుఫానులు వచ్చినా సరే, బాబాను స్మృతి చేయడంతో రక్షింపబడతారు. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. లోభానికి వశమై ఏ వస్తువును దాచిపెట్టి మీ వద్ద ఉంచుకోకూడదు. తండ్రి ఆజ్ఞపై నడుస్తూ ఉండాలి.

2. బాబా ఏది తినిపిస్తే, ఏది ధరింపచేస్తే, ఒక్క శివబాబా భండారి నుండే తీసుకోవాలి. దేహాభిమానంలోకి రాకూడదు. మమ్మా, బాబాలను పూర్తిగా ఫాలో చేయాలి.

వరదానము:- సర్వ ఖజానాలను పంచుతూ మరియు పెంచుతూ సదా నిండుగా ఉండే బాలకుని నుండి యజమాని భవ

తండ్రి పిల్లలందరికీ ఒకే విధంగా ఖజానా ఇచ్చి బాలకుని నుండి యజమానిగా చేసారు. ఖజానా అందరికీ ఒకే విధంగా లభించాయి కానీ ఒకవేళ ఎవరైనా నిండుగా లేకపోతే దానికి కారణము, ఖజానాలను సంబాళించడము లేక పెంచడము రావడం లేదు. పెంచుకునే పద్ధతి పంచడము మరియు సంభాళించే పద్ధతి, ఖజానాను పదే-పదే చెక్ చేసుకోవడము. అటెన్షన్ మరియు చెకింగ్ - ఈ రెండు కాపలాదారులు సరిగ్గా ఉన్నట్లయితే ఖజానా సదా సురక్షితంగా ఉంటుంది.

స్లోగన్:- ప్రతి కర్మను అధికారీతనం యొక్క నిశ్చయం మరియు నషాతో చేసినట్లయితే శ్రమ చేయాల్సిన అవసరముండదు.